POLITICAL NEWS9 (PN9TV)
NVR tv
ప్రతి మాట జనం కోసం
NAMA BORADCASTING PVT. LTD.
APTEL/ RNI /2025/65981
# పొలిటికల్ పవర్
POLITICAL POWER
సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక
Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com
Voice of A.P. & Telangana BHARAT TELUGU TV
సంపుటి : 4 సంచిక : 211 | గురువారం, 5-06-2025 | ఎడిటర్ : నామ వినోద్ | పేజీలు : 12 వెల : 2-00

## స్వదేశీ ఆయుధాలతో సత్తా చాటాం

**- కేంద్ర మంత్రివర్గ భేటీలో ప్రధాని మోదీ వెల్లడి**
**- సిందూర్‌పై రక్షణ శాఖ ప్రజెంటేషన్**



**న్యూఢిల్లీ, జూన్ 4, పొలిటికల్ పవర్ న్యూస్:** మన దేశీయంగా అభివృద్ధి చేసిన ఆయుధాలతో ఆపరేషన్ సిందూర్‌లో సత్తా చాటామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కాలానుగుణంగా యుద్ధతంత్రాలు మారుతూ వస్తున్నాయని.. ఇక ముందు భారత్‌లో 'మేకిన్ ఇండియా' ఆయుధాలు, వ్యవస్థలకే ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీ నేతృత్వంలో మూడున్నర గంటల పాటు కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత మంత్రులతో భేటీ ఇదే తొలిసారి కూడా. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల సమయంలో భారత్ చూపిన సత్తాపై ఈ భేటీలో ఒక ప్రజెంటేషన్ ఇచ్చినట్టు సమాచారం. మన రక్షణ శాఖ చెప్పినదానికంటే ఎక్కువగా నష్టం జరిగినట్టుగా పాకిస్థాన్ స్వయంగా బయటపెట్టిన అంశాన్ని కూడా ఇందులో ప్రస్తావించినట్టు తెలిసింది. ఇక ప్రధాని మోదీ నేతృత్వంలో మూడోసారి సర్కారు ఏర్పాటై ఈ నెల 9వ తేదీకి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో.. వివిధ మంత్రిత్వ శాఖలు సాధించిన విజయాలపై మరో ప్రజెంటేషన్ కూడా ఇచ్చినట్టు సమాచారం. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ, జలశక్తి శాఖ విజన్ 2047 ప్రణాళికలను వివరించినట్టు తెలిసింది. మరోవైపు దేశంలో ఏటేటా పెరిగిపోతున్న ఊబకాయం సమస్య, ఆరోగ్యకర జీవన శైలిని అనుసరించాల్సిన అవసరంపై ఆరోగ్య శాఖ ప్రజెంటేషన్ ఇచ్చినట్టు సమాచారం.

## ప్రజలతో మమేకమే.. ప్రజాసేవ సారాంశం

**- ట్రైనీ ఐఏఎస్‌లతో గవర్నర్**



**హైదరాబాద్, జూన్4 (ఆంధ్రజ్యోతి):** 'ప్రయాణం చేయండి, ప్రజలను కలవండి, వారితో సన్నిహితంగా ఉండండి. వారి సమస్యలను అర్థం చేసుకోండి. ఇదే ప్రజాసేవ సారాంశం' అని తెలంగాణ కేడర్ ట్రైనీ ఐఏఎస్ అధికారుల (అసిస్టెంట్ కలెక్టర్లు)కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేయడం వల్ల ఉన్న ఉపయోగాలను వివరించారు. బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో నూతన ఆవిష్కరణలు, అభివృద్ధికి సానుకూల కృషికి అపార అవకాశాలున్నాయని అన్నారు. ఎంసీఆర్‌హెచ్‌డీ వైస్ చైర్మన్ శాంతికుమారి, కోర్సు డైరక్టర్ ఉషారాణి శిక్షణలో ఉన్న ఐఏఎస్ అధికారులతో కలిసి రాజ్‌భవన్‌కు వచ్చారు. పాలనలో రాజ్‌భవన్ పాత్ర, గవర్నర్ బాధ్యతలను గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ వారికి వివరించారు. కాగా, సివిల్ సర్వీసెసలో ఈ విజయం మీ క్రమశిక్షణ, సంకల్పం, పట్టుదలకు ఫలితమని సివిల్ సర్వీసెస్, ఇండియన్ ఫారెస్టు సర్వీసుకు ఎంపికైన అభ్యర్థులతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి సివిల్ సర్వీసెసలో విజేతలైన అభ్యర్థులను బుధవారం రాజ్‌భవన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో గవర్నర్ సన్మానించారు.

## అమర్‌నాథ్ యాత్రికుల భద్రతకు 'ఆపరేషన్ శివ'



**న్యూఢిల్లీ, జూన్ 4, పొలిటికల్ పవర్ న్యూస్:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో వచ్చే నెలలో ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్రను దృష్టిలో పెట్టుకుని యాత్రికుల భద్రత కోసం భారత భద్రతా బలగాలు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. ఈ యాత్ర సజావుగా సాగేలా చూసేందుకుగాను భద్రతా బలగాలు 'ఆపరేషన్ శివ'ను ప్రారంభించాయి. జూలై 3న ప్రారంభం కానున్న ఈ యాత్ర ఆగస్టు 9 వరకు 38 రోజుల పాటు సాగనుంది. జూలై 3న మొదటి బ్యాచ్ యాత్రికులతో కూడిన బస్సులు శ్రీనగర్ నుంచి బయలుదేరుతాయి. మరోవైపు భద్రతా ఏర్పాట్లను లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ షా సమీక్షించారు. 50వేలకు పైగా సైనికులను యాత్ర మార్గాలు, బేస్ క్యాంపులు, సున్నిత ప్రదేశాల్లో మోహరించారు. బాడీ స్కానర్లు, సీసీటీ వీ కెమెరాలు, 24/7 నిఘాతో కూడిన మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేయనున్నారు.

## కియోస్క్‌తో టీటీడీ సేవలు సులువు..



**తిరుమల, జూన్4 పొలిటికల్ పవర్ న్యూస్:** రానున్న రోజుల్లో టీటీడీలో కియోస్క్ (సెల్ఫ్ ఆపరేటెడ్ మిషన్) యంత్రాలు కీలక పాత్ర పోషించనున్నాయి. కియోస్క్‌ల సాయంతో భక్తులకు టీటీడీ సేవలు సులభంగా అందుతున్నాయి. పైగా బోలెడంత సమయం ఆదా అవుతోంది. దీంతో ఈ కియోస్క్‌లను విరివిగా వినియోగించేందుకు టీటీడీ సిద్ధమవుతోంది. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులు హుండీ ద్వారా కాకుండా విరాళాలు ఇవ్వాలంటే పెద్ద తతంగమే ఉండేది. రూ.లక్షకుపైగా విరాళాలు ఇవ్వాలంటే దాతల విభాగానికి చేరుకుని, అక్కడ అన్ని వివరాలూ తెలియజేసిన తర్వాతే విరాళాలు తీసుకునేవారు. రూ.లక్షలోపు విరాళాలకు వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఓ కౌంటర్‌ను ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ వివరాలు నమోదు చేయడం, కార్డు లేదా నగదుతో విరాళాలు చెల్లించడం వంటి ప్రక్రియతో భక్తులు ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో రూ.లక్షలోపు విరాళాలిచ్చే భక్తులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో తొలిసారిగా వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఈ కియోస్క్ మిషన్‌ను ఏర్పాటు చేశారు. భక్తులు దీనిలోని క్యూఆర్ కోడ్‌ను తమ సెల్‌ఫోన్‌తో స్కాన్ చేసి యూపీఐ ద్వారా రూ.లక్షలోపు ఎంతైనా విరాళంగా అందించవచ్చు. ఇది మంచి ఫలితాలను ఇవ్వడంతో టీటీడీ ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో 20 కియోస్కులు ఏర్పాటు చేసింది. వీటి ద్వారా ఇప్పటివరకు రూ.4 కోట్ల విరాళాలు రావడం గమనార్హం. ఇక టీటీడీ అందిస్తున్న మరికొన్ని సేవల్లోకి కియోస్కలను ప్రవేశపెట్టాలని అధికారులు భావిస్తున్నారు.

**బ్రేక్ టికెట్ల ప్రింట్ కూడా తీసుకోవచ్చు**

ఈ కియోస్క్‌లో వీఐపీ బ్రేక్ టికెట్లను కూడా సులభతరంగా పొందేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఉండే ఈ కియోస్క్ మిషన్‌లో బ్రేక్ దర్శన టికెట్ ఆప్షన్‌లోకి వెళ్లి ఎన్‌రోల్‌మెంట్ నంబరును ఎంటర్ చేసి పేమెంట్ చేస్తే టికెట్ ప్రింట్ ఇస్తుంది. దీంతో భక్తులు వారు బస చేసే అతిథిగృహాలు, కాటేజీల్లోనే సులభంగా టికెట్లు పొందవచ్చు. ఇలా పలు విభాగాల్లోకి కియోస్కలను ప్రవేశపెట్టి భక్తులకు సులభతరంగా సేవలు అందించాలని టీటీడీ ప్రణాళిక రూపొందిస్తోంది. ఇది భక్తులకు ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

# పేట మున్సిపాలిటీ వార్డుల విభజన

**- 22 వార్డులు గా విభజింపబడిన అశ్వరవుపేట మున్సిపాలిటీ**
**- అన్నీ ప్రభుత్వ ఆఫీసుల్లో అందుబాటులో వార్డు డివిజన్ ముసాయిదా**
**- రాజకీయపార్టీల కార్యాలయాలకు అందజేత**



**పొలిటికల్ పవర్ న్యూస్ ఆశ్వారావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ బాష జూన్ 04 :**
ఆశ్వారావుపేట మున్సిపాలిటీని 22 వార్డులుగా విభజించారు.విభజించిన వార్డుల యొక్క ముసాయిదాను స్తానీక శాసనసభ్యులు జారే ఆదినారాయణకు మరియు అన్నీ రాజకీయపార్టీల కార్యాలయాలకు,వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు చెరవేయబడ్డాయి. తెలంగాణ మునిసిపల్ అమెండ్మెంట్ యాక్ట్ (యాక్ట్ నె.4/2025,) తేది:04.01.2025 ద్వారా అశ్వారావుపేట పురపాలక సంఘం (22)వార్డులుగా,ప్రభుత్వ ఉత్తర్వులు నెం.269 MA&UD తేది: 29.05.2025 నిబంధనల ప్రకారం వార్డుల విభజన జరిగిందని అధికారులు తెలియచేసారు.ఈప్రకటన వెలువడినప్పటినుంది 7 రోజులలోగా సలహాలు,సూచనలు లిఖితపూర్వకంగా స్వీకరిస్తున్నట్లు ఒకఅధికారిక ప్రకటన ద్వారా మున్సిపల్ అధికారులు తెలియచేసారు.

విభజింపబడిన వార్డుల యొక్క వివరాలు ఈ విధంగా

1. వడ్డెర బజార్, మద్దిరావమ్మ గుడి రోడ్డు , చింతల బజార్, వేముల నాగేశ్వరరావు గారి బజార్
2. దొంతికుంట
3. పోలుమాటి గొంతెమ్మగారి బజార్, యన్నం శెట్టి బజార్, చిన్నంశెట్టి బజార్, నిమ్మల బజార్, పాపిడిగూడెం రోడ్
4. తిరువూరు నాగేశ్వరరావు గారి బజార్ ,శివయ్య గారి బజార్, దూదేకుల బజార్ ,కన్యకా పరమేశ్వరి గుడి రోడ్డు , మేరీల బజార్ , తూర్పుబజార్
5. ముస్లిం బజార్, జల్లిపల్లి బజార్ ,దూపకుంట్ల బజార్ ,క్రాంతి ట్రాన్సుపోర్ట్ ఏరియా , భువనేశ్వరి రైస్ మిల్ బజార్.
6. పేటమాలపల్లీ పాతఊరు , పేటమాలపల్లి కొత్త ఊరు , చిలువూరు రామరాజు గారి బజార్, గెస్ట్ హౌస్ బజార్
7. పోస్ట్ ఆఫీస్ రోడ్డు , హేమంత్ లక్ష్మి రైస్ మిల్ బజార్, ఎం.ఎల్ పార్టీ ఆఫీస్ బజార్, కోతమిషన్ బజార్ , అటెండర్స్ కాలనీ.
8. మెరుపు కాలనీ, పేపర్ బోర్డు క్వాటర్స్ , నందమూరి కాలనీ ,జలగం నగర్.
9. ఏ.ఎస్.ఆర్ నగర్, బి.సి కాలనీ ఉత్తరంభాగం
10. ఫైర్ కాలనీ , మోడల్ కాలనీ
11. లక్కీఅపార్ట్మెంట్ బజార్, పోకల బజార్, ఆటోనగర్, వికలాంగుల కాలనీ ,బండి పుల్లారావు గారు రోడ్డు వరకు
12. గుర్రాల చెరువు , మారుతి నగర్
13. హెచ్.పీ గ్యాస్ ఏరియా,(బి .సి. ఎం రోడ్) గుర్రాల చెరువు రోడ్ , కాళింగుల బజార్, తిరుమల నగర్ ,మారుతి నగర్ పడమరభాగం
14. తూర్పుబజార్, దివాణం బజార్ ,గాంధీబొమ్మ సెంటర్ , మహాలక్ష్మి గుడి వద్ద నుండి శీమకుర్తి రామలింగం గారి ఇంటి వరకు , మంగల బజార్, గౌడ బజార్
15. వెలమవారి బజార్, కోనేరు బజార్, గడగమ్మ భూపతి రాజు మాస్టర్ గారి ఇంటి నుండి పాలడుగుల రంగమణి గారి ఇంటి వరకు
16. రామాలయం బజార్, మున్సిపాలిటీ ఆఫీస్ వెనక ఏరియా , జవహర్ కాన్వెంట్ చెక్ పోస్ట్ వరకు
17. బీసీ కాలనీ దక్షిణ భాగం , ఇందిరా కాలనీ ఉత్తర భాగం
18. పేరాయిగూడెం దక్షిణ భాగం ,నెహ్రూ నగర్ తూర్పు భాగం , ఫైర్ కాలనీ
19. షిరిడి సాయి నగర్ రోడ్డు నెం .1 నుండి రోడ్డు నెం.10 వరకు , గోగుల బంధం కర్నాటి రాధ గారి ఇంటి వరకు
20. మైనార్టీ కాలేజ్ ఏరియా, దండాబత్తుల బజార్, అయ్యర్ గారి బిల్డింగ్ ఏరియా, నాగేశ్వరరావు హాస్పిటల్ ఏరియా , కట్టా రామదాసు గారి బజార్, దారా సాయిబాబా గారి షాప్ వద్ద నుండి జల్లిపల్లి మల్లు గారి షాపు వరకు
21. ఇందిరా కాలనీ దక్షిణ భాగం , బి.ఎస్.ఆర్ నగర్ ఉత్తర భాగం
22. ఫైర్ కాలనీ, మోడల్ కాలనీ దక్షిణ భాగం

గా మొత్తం 22 వార్డులుగా అశ్వరావుపేట మున్సిపాలిటీని విభజించడం జరిగినది.

## 24 గంటల్లో 864 కొవిడ్ కేసులు



**న్యూఢిల్లీ,పొలిటికల్ పవర్ న్యూస్:** దేశంలో గడచిన 24 గంటల్లో 864 కొవిడ్-19 కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం క్రియాశీలక కేసుల సంఖ్య 4,302కు చేరిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కోవిడ్ సంబంధిత కారణాలతో ఈ ఏడాది మరణించిన వారి సంఖ్య 44కు చేరింది. మరోవైపు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ కోరింది. తగినంత ఆక్సిజన్‌తో పాటు వెంటిలేటర్లు, పడకలు, తప్పనిసరి ఔషదాలు సిద్ధం చేసుకోవాలని సూచించింది. ప్రజలు శుభ్రతను పాటించాలని, అనారోగ్యంగా అనిపిస్తే ఎక్కువ మంది గుమికూడే చోటకు వెళ్లరాదని కేంద్రం సూచించింది. హిమాచల్‌ప్రదేశ్‌లో మాస్క్ తప్పనిసరి చేశారు.

## రీల్స్ చేస్తూ నదిలో మునిగి ఆరుగురి మృతి



**ఆగ్రా,పొలిటికల్ పవర్ న్యూస్:** ఉత్తర ప్రదేశ్‌లోని ఆగ్రా సమీపంలో విషాదం చోటుచేసుకుంది. యమునా నదిలో రీల్స్ చేస్తూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు బాలికలు మృతి చెందారు. నలుగురు బాలికలు అక్కడికక్కడే మృతి చెందగా, కొన ఊపిరితో ఉన్న ఇద్దరిని గ్రామస్థులు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ వారు కూడా మరణించారు. బాలికలు నదిలోకి దిగడానికి ముందు ఒడ్డున వీడియోలు చిత్రీకరించినట్లు సాక్షులు తెలిపారు. వారు నది సమీపంలోని పొలాల్లో పని చేస్తారని, వేడి నుంచి ఉపశమనం పొందేందుకు స్నానం చేయడానికి నదిలోకి వెళ్లారని అధికారులు పేర్కొన్నారు. ఆ ఆరుగురు బాలికలు ఒకే ఉమ్మడి కుటుంబానికి చెందిన వారు కావడంతో వారి అకాల మరణం వారి కుటుంబంతో పాటు గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

# టోల్‌ప్లాజా, బస్వాపూర్ చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాచారెడ్డి

- పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో నిరంతర పర్యవేక్షణ
- నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది .
- చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలు తనిఖీ చేయాలని సూచించారు
- రాత్రి సమయంలో తప్పకుండా టార్చ్ లైట్ ఉపయోగించాలని తెలిపారు.



**పొలిటికల్ పవర్ కామారెడ్డి జిల్లా స్టాఫ్ బ్యూరో బషీర్:**
కామారెడ్డి జిల్లాలో పశువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘన్పూర్ చెక్‌పోస్ట్, భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్‌ప్లాజా, బస్వాపూర్ చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా సరిహద్దుల్లో మొత్తం ఏడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, వీటిలో 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. పోలీసు శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీ, వాహనాల ఎంట్రీ రికార్డుల పరిశీలనను స్వయంగా పరిశీలించి, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి తగిన సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పశువుల రవాణా విషయంలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యగా ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణావంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సంబంధిత వాహనాల్లో చట్టబద్ధమైన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని, అక్రమ రవాణా జరిగితే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదనీ, ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద అక్రమ రవాణా గమనించిన పక్షంలో వెంటనే డయల్ 100 కు గాని లేదా నేరుగా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో ద్వేషపూరిత, రెచ్చగొట్టే మరియు అసభ్యకరమైన పోస్టులు పెడితే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి తెలిపారు.

# జీవనశైలిలో మార్పు సైకిల్ తొక్కడంతో సాధ్యం : డాక్టర్ సాయి శ్రీ




**వాయల్పాడు: 04 జూన్ (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ :**

జీవన శైలి లో మార్పు సైకిల్ తొక్కడంతోనే సాధ్యం అని చింతపర్తి పి. హెచ్. సి. వైద్యులు డాక్టర్ సాయి శ్రీ మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. జాతీయ సైకిల్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ ని నినాదాలు చేస్తూ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న యాంత్రిక జీవనంలో శారీరక శ్రమ లేక పోవడం వల్ల ఊబకాయం, షుగర్, బి. పి, థైరాయిడ్, గుండె జబ్బులు,క్యాన్సర్ వంటి జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని వీటన్నిటిని అదిగమించాలంటే మనిషికి శారీరక శ్రమ ఆట విడుపు ఉండాలి అందుకే ప్రతీ రోజూ ఒక అరగంట సైకిల్ తొక్కడం వల్ల షుగర్, బి. పి ని నియంత్రణ చేయచ్చు. డబ్బు ఆదా చేయచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు భానుబి, సి. హెచ్. ఓ లు, ఏ. ఎన్. ఎమ్ లు, ఆశాకార్యకర్తలు, లింక్ వర్కర్ రమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తిలో వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ



- పాల్గొన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే సూర్యనారయణరెడ్డి మరియు వైకాపా శ్రేణులు
- తహసీల్దార్ కార్యలయంలో వినతి పత్రం అందజేత

**పొలిటికల్ పవర్ న్యూస్ అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 04:**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గ కేంద్రమైన అనపర్తిలో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు అధికారిపార్టీ ఏర్పడి సంవత్సర కాలం అయిన సందర్భంగా అనేక హామిలు ఇచ్చి నేరవేర్చలేదుని అధికారపార్టీ తీరుపై వేన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని అనపర్తి వైసిపి మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారయణరెడ్డి అధ్యర్వంలో స్దానిక వైసిపి కార్యలయం నుంచి ఎమ్మార్వో ఆఫీసు వరుకు ర్యాలీ నిర్వహించి అధికార పార్టీ ఇచ్చిన హామిలు నేరవేర్చాలి అని వినతి పత్రం అందజేసారు. అంతకుముందు అనపర్తి దేవిచౌక్ వద్ద చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారనే కారణంగా వైసీపీ నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. చెవిలో పువ్వులు పెట్టుకుని ప్రజలను మోసం చేసిన టీడీపీ నాయకత్వంపై నినాదాలు చేస్తూ గట్టి వ్యతిరేకతను చాటారు.
ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే సూర్యనారయణరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికలు ముందు అనేక హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చారుని,కాని సంవత్సరకాలం అవుతున్న ఇంకా ఇచ్చిన హామిలు నేరవేర్చకుండా కాలాయాపన చేస్తూ ప్రజలును మభ్య పెడుతున్నారుని,ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం అయిన సందర్భంగా ఏవి అయితే అబద్దపు హామిలు ఇచ్చి ప్రజలును వెన్నుపోటు పోడిచారో వారికి గుర్తు చేయడానికి ఈ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలియజేసారు. వైసిపి పార్టీ నియోజకవర్గ పరిశీలకులు రాజమండ్రి సిటీ మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాష్ రావు మాట్లాడుతూ ఎన్నో అబద్దపు హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, హామిలును గాలికి వదిలేసి ప్రజలును వెన్నుపోటు పొడిచి ఏడాది అయిన సందర్భంగా వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,ప్రజలు అన్ని తెలుసుకుంటున్నారుని రాబోయే రోజులుకు బాబుకు సరైన శిక్ష విధిస్తారుని



తెలియజేసారు.ఎండను కూడా లెక్క చేయకుండా ఈ వెన్నుపోటు దిన నిరసన కార్యక్రమానికి వేలాదిగా కార్యకర్తలు తరిలివచ్చి విజయవంతం చేసారుని వారిందరికి పెద్ద ఎత్తున ధన్యవాదాలు అని మాజీ ఎమ్మెల్యే సూర్యనారయణరెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అనపర్తి



నియోజకవర్గ వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతబాబుకు నీకు తేడా ఏముంది మఠం విజయ్ భాస్కర్!

- కోర్టు ఆర్డర్లు మీకు పట్టాదా?ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేసే పద్ధతులు మానుకోండి!
- అక్రమ కట్టడాలు కూల్చివేయాల్సిందే!
- వెదుల్ల లచ్చిరెడ్డి డి.ఎల్.ఓ కేంద్ర కమిటీ సభ్యులు

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,04:**
గిరిజన ఎమ్మెల్యే గా చెప్పుకొనే మిరియాలా శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులుగా చెప్పుకొనే విజయ భాస్కర్ మీరిరువురు మైనింగ్ డాన్ అనంతబాబు కంటే ఘోరమైన మనుషుల్లా ఉన్నారని దండకారణ్య లిబరేషన్ ఆర్గనిజేషన్ కేంద్ర కమిటీ సభ్యులు వెదుళ్ల లచ్చిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కొర్ర మార్క్ రాజ్ తీవ్రంగా విమర్శించారు.మీరు అధికార ప్రభుత్వంలో వచ్చినప్పటి నుండి ఆదివాసీ హక్కులను చట్టాలను హరించే ప్రకటనలు గుప్పిస్తూ ఆదివాసీ ప్రజలను అబద్రతకు గురిచేస్తున్నారని మాట్లాడితే వలస పక్షులైన గిరిజనేతరుల పక్షాన మాట్లాడి ఆదివాసీ భూ చట్టాలను నిర్వీర్యం చేసే కార్యక్రమాలకు పాల్పడుతున్నారని లచ్చిరెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు.ఇటీవల గిరిజనేతరులకు ఇళ్ల స్థలాలివ్వాలని వివాదాస్పద ప్రకటనలు గుప్పించిన రంప ఎమ్మెల్యే శిరీష నేడు తన భర్తతో ఏకమై అక్రమ కట్టడాలకు ప్రోత్సాహిస్తున్నారని, అందులో భాగంగానే కోర్టు ఆదేశాల మేరకు అక్రమ కట్టడాలను కూల్చుతున్న జిల్లా రెవిన్యూ యంత్రాంగాన్ని అడ్డు తగులు తున్నారని మీకు ఆదివాసీ సమాజం క్షమించదని మిమ్మల్ని త్వరలో మన్యం నుండి తరిమి వేయడం తథ్యమని దండకారణ్య లిబరేషన్ ఆర్గనిజేషన్ కేంద్ర కమిటీ సభ్యులు వెదుళ్ల లచ్చిరెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు కొర్ర మార్క్ రాజ్ విరుచుకు పడ్డారు.వలస గిరిజనేతరా పక్షులతో కుమ్మక్కయ్ కోట్లాది రూపాయలకు కక్కుర్తి పడి ఆదివాసీ హక్కులను, చట్టాలను కాలరాయడానికి సహితం వెనుకాడని మీకు గిరిజన ప్రజలు త్వరలోనే అధికారం నుండి, గిరిజన ప్రాంతం నుండి గెంతి వేయనున్నారని హెచ్చరించారు.వీళ్ళు జిల్లా యంత్రాంగన్ని కూడా డబ్బుతో ప్రలోభపెట్టి గాలం వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, వీరిరువురు ఆగడాలకు





లొంగిపోకూడదని అధికార యంత్రాంగాన్ని చూసించారు.
ఇకనైనా గిరిజన ఎమ్మెల్యే గా చెప్పుకొనే మిరియాలా శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులుగా చెప్పుకొనే విజయ భాస్కర్ మీరిరువురు మీ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.
కనుక కోర్టు ఆదేశాలను తూచ తప్పకుండ పాటిస్తూ అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిందేనని లేకపోతే త్వరలోనే భారీ ఎత్తున ఉద్యమం తప్పదని డి.ఎల్.ఓ నాయకులు లచ్చిరెడ్డి, మార్క్ రాజ్ లు హేచ్చరించారు.

# ప్రజలు జగన్ మోహన రెడ్డి ని లెవెన్ మోహన్ రెడ్డి గా మార్చిన రోజు ఇది

- ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
- బిక్కవోలు లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**పొలిటికల్ పవర్ న్యూస్ అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 04:**
తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు:



ఆంధ్రప్రదేశ్ లో సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజున జగన్మోహన్ రెడ్డి దుష్ట పాలన మాకు వద్దు, సుపరిపాలన మాత్రమే కావాలి అని జగన్ మోహన్ రెడ్డిని లెవెన్ మోహన్ రెడ్డి గా మారుస్తూ ప్రజలు తీర్పునిచ్చిన రోజు ఇదిని సత్య ప్రమాణం గెలిచిన రోజు ఇది అని ,వైఎస్ఆర్ సిపి నాయకులు జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా ప్రకటించడం సరికాదు అంటే దానర్థం ప్రజలు మీకు వెన్నుపోటు పొడిచారు అనేనా వై నాట్ 175 స్థాయి నుండి జగన్మోహన్ రెడ్డి 11 స్థానాలకు పరిమితం చేశారు దాంతో ఆ ఫ్రస్టేషన్ తట్టుకోలేక ఆ పరాజయాన్ని జీర్ణించుకోలేక ఈరోజు ప్రజలపైనే నెట్టడం అంటే చాలా సిగ్గుచేటు అయిన విషయం అని ఎమ్మెల్యే అన్నారు. అనపర్తి నియోజకవర్గంలో డిసెంబర్ 23 2020 ఒక చారిత్రకమైన రోజు ఆ రోజున నాటి శాసనసభ్యుల దంపతులు మరియు నేను నా సతీమణి ఇక్కడ బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయంలో సత్య ప్రమాణాలు చేయడం జరిగింది ఆ రోజు స్వామివారి సమక్షంలో ఆ దంపతులు చెప్పడం జరిగింది.... మేము చెప్తుంది తప్పు అయితే ఆ స్వామివారి మమ్మల్ని శిక్షిస్తాడు రామకృష్ణారెడ్డి చెప్పింది తప్పు అయితే రామకృష్ణారెడ్డిని శిక్షిస్తాడు అని ఆ దంపతులు స్వామివారి ఎదుట స్పష్టంగా చెప్పడం జరిగిందిని ఆ స్వామివారు ఏ వాస్తవాలు గ్రహించాడో నిజాలు గ్రహించాడో 2024 జూన్ నాలుగో తేదీన స్వామివారు తన నిర్ణయాన్ని ప్రకటించారు. అందుచేత ఆ స్వామివారికి కృతజ్ఞతలు తెలియజేయాలి అనే ఉద్దేశంతో ఈరోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అని అన్నారు. అనంతరం బలభద్రపురం ఎమ్మెస్. ఆర్ పంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్దాయి లో సైకో విమోచన దిన కార్యక్రమాన్ని నిర్వహించారు.సైకో పాలన నుంచి విముక్తి లభించి నేటికి ఏడాది గడుస్తున్న సందర్భంగా ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారుని కేక్ కట్ చేసి టిడిపి మరియు కూటమి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు,మండల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ చట్టం పై ప్రజలకు అవగాహన

**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్04 :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టంపై ప్రజలకు పూర్తి అవగాహన కోసం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న తరుణంలో అశ్వారావుపేట నియోజకవర్గంలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జమ్మిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారులతో కలిసి భూభారతి చట్టం యొక్క ముఖ్యమైన విధివిధానాలను ప్రజలకు స్పష్టంగా వివరించారు భూమి రికార్డుల సరళీకరణ భూ యాజమాన్య హక్కుల స్పష్టత భూ వివాదాల పరిష్కారం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామస్తులు తమ భూసంబంధించిన సమస్యలను అధికారులకు దరఖాస్తుల రూపంలో అందించారు అనంతరం కావడిగుండ్ల పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హత సాధించిన పేద ప్రజలకు ఇంటిమంజూరు పత్రాలు అందజేసి ఇంటి నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామకృష్ణ, డిటి హుస్సేన్,ఆర్ఐలు పద్మావతి, కృష్ణ,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ ,తుమ్మా రాంబాబు, ప్రమోద్,ఫణి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు స్థానిక నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ శాఖ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# 33 కోట్లతో వెంగళరావు ప్రాజెక్ట్ పునరుద్ధరణ శంకుస్థాపన

**- భూ సమస్యలు పరిష్కరించటం కోసమే రెవెన్యూ సదస్సులు**

**- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**





**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్,04:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా ప్రజలకు భూమి సంబంధిత హక్కులను పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది ఇందులో భాగంగా చంద్రుగొండ మండలంలోని సీతాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నేడు రెవెన్యూ అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అధికారులతో కలిసి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ప్రజలకు వివరించారు భూభారతి చట్టం ద్వారా భూ నమోదును పూర్తిగా డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా చేయడం రెవెన్యూ రికార్డుల పారదర్శకత భూ యజమానుల హక్కుల రక్షణ వంటి ప్రయోజనాలను ఎమ్మెల్యే గారు వివరించారు అలాగే ప్రజలు ఇప్పటివరకు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు ఈ సదస్సు ఉపయోగపడునుంది ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి వివిధ భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు.

**వెంగళరావు ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన**

సీతాయిగూడెం గ్రామంలో అతి పురాతనమైన వెంగళరావు ప్రాజెక్ట్ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పూర్తిగా నిర్వీర్యమై సిదిలావస్థకు చేరింది రైతులకు జీవనాధారమైన ఈ ప్రాజెక్ట్ నేడు మరల పునర్వైభవాన్ని సంతరించుకోవడానికి దారితీసింది ప్రాజెక్ట్ పునరుద్ధరణను అత్యంత ప్రాముఖ్యంగా పరిగణించిన కాంగ్రెస్ పార్టీ మరియు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రాజెక్ట్ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.ఈ సందర్భంగా మొత్తం రూ 33 కోట్ల నిధులు కేటాయించి ప్రాజెక్ట్‌లో అలుగు నిర్మాణం మైనర్ వర్కులు మరియు ఇతర మరమ్మతులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.

# ఐకెపి కార్యాలయంలో తలకిందులుగా జెండా..

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,05:** తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో జాతీయ జెండాకు అవమానం జరిగింది. మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయం లో ఏపిఎం ముక్తేశ్వర్ తలకిందులుగా జెండాను ఆవిష్కరించారు.జెండా పూర్తిగా తలకిందులుగా ఎగిరేసి కనీసం తప్పుగా ఎగిరేశామనే ఆలోచన లేకుండా జాతీయ గీతం ఆలాపించారు. అయినప్పటికి తప్పును గుర్తించలేదు.ఐదు నిమిషాల తరువాత జెండా తలకిందులుగా ఎగిరేసామని గుర్తించి జెండాను కిందకు దింపి మల్లి జెండా ఎగురవేసాడు.జాతీయ జెండాకు ఇంత పెద్ద అవమానం జరిగిన తాను ఏమి తప్పు చేయనట్లు వ్యవహరించిన తీరుతో పలువురు అవాక్కయ్యారు.జాతీయ జెండాకు ఇంతటి అవమానం చేసిన ఏపిఎంపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు..

# మన ఊరు మన బడి అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల మరమ్మతు పనులు త్వరగా పూర్తిచేసి ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,**



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల మరమ్మతు పనులు త్వరగా పూర్తిచేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీరాజ్, టి.డబ్ల్యూ.ఐ.డి.సి, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులతో ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పన పై సమీక్ష నిర్వహించారు. మన ఊరు మనబడి కింద కొంత పనులు జరిగి మధ్యలోనే నిలిచిపోయిన పనులను కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరగా పూర్తి చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లను ఆదేశించారు. నిలిచిపోయిన మన ఊరు మనబడి పనులకు నిధులు తక్షణమే మంజూరు చేస్తున్నానని, పనులు మాత్రం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పాఠశాలల మరమ్మతు పనులు సైతం కొన్ని మధ్యలో ఆగిపోయాయని, మరుగుదొడ్లు, తాగునీరు, ఫ్యాన్లు వంటి పనులు సైతం త్వరగా పూర్తి చేయాలని, రిపేర్లు పూర్తి చేసి డబ్బులు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా త్వరలో పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు పునః ప్రారంభం కాబోతున్నాయని, అంగన్వాడి కేంద్రాల్లో చేపట్టిన మరమ్మతు పనులు కొత్త భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. టి.డబ్ల్యూ.ఐ.డి.సి, కార్యనిర్వహక ఇంజనీరు, పంచాయతీరాజ్, డి. ఈ, ఎ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన స్వయం సమృద్ధి కోసం రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ

**- "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు**




**అశ్వారావుపేట, పొలిటికల్ పవర్ న్యూస్ (ఆర్సి కారం వెంకటేష్) జూన్ :** పంటల సాగులో నాణ్యమైన విత్తనాల పాత్రను గుర్తించి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు జూన్ 2వ తేదీన ఈ వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా ములకలపల్లి మండలంలోని రైతు వేదికలో ఎంపిక చేసిన రైతులకు నాణ్యమైన విత్తనాలు అందకేజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగాంజలి మాట్లాడుతూ రైతులు ఈ నాణ్యమైన విత్తనాలను సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయ్యే విత్తనాల్ని తోటి రైతు సోదరులకు తక్కువ ధరకి అందజేయాలని మరియు ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు మరియు సూచనలు ఇవ్వబడతాయని తెలిపారు. ఈ పథకం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమని రైతు సోదరులు ఈ నాణ్యమైన విత్తనాన్ని సాగు చేసేటప్పుడు కొన్ని మెలకువలు పాటిస్తే అదే విత్తనాన్ని కనీసం రెండు నుంచి మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు తెలియజేశారు. అదేవిధంగా ఈ విత్తనాలు శిలీంద్ర నాశిని మందులతో విత్తన శుద్ధి చేయబడినవి కాబట్టు ఈ విత్తనాలు ఆహారంగా వాడకూడదని మరియు విత్తనాన్ని ఇతర రకం విత్తనాలతో కలపరాదని అని తెలియజేశారు. ములకలపల్లి మండలంలోని 12 రెవెన్యూ గ్రామాలకు గాను 12 వరి రకం డబ్ల్యూ.జి.ఎల్ - 44 (సిద్ధి) 10 కేజీల సంచులు మరియు 24 పెసర ఎం.జి.జి 295 రకం మూడు కేజీల సంచులు రైతులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగాంజలి, ములకలపల్లి మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు మనోహర్, రమేష్, రాహుల్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి ఇందిరమ్మ.

**- ఇందిరమ్మ ఇల్లు భూమిపూజలో పాల్గొన్న జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు**





**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,04:** ఆసిఫాబాద్ మండలం లోని చిల్లటిగూడ గ్రామపంచాయతీ లో ఇందిరమ్మ ఇల్లు భూమిపూజలో పాల్గొన్న కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నాన్నారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొమ్మెనా బాలేష్ గౌడ్,మేకర్తి శ్రీనివాస్, వినోద్,బబ్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# తెలంగాణ ప్రజలకు కేంద్రం పండుగ

**- ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం**
**- సామాన్య ప్రజలకు సంతోషం**
**- బిజెపి రాష్ట్ర నాయకుడు మున్నూరు రవీందర్ వెల్లడి**




**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఒకేసారి మూడు నెలలకు సరిపడే రేషన్ బియ్యంతో పాటు గోధుమలు చక్కెర. పంపిణీ పంపిణీ చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలు పండుగ చేసుకుంటున్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు. ఎప్పుడు లేని విధంగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం తీసుకోవడం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బడుగు జీవులలో బాధలు తొలగించాడని అన్నారు. ముందస్తు వర్షాల వల్ల రాబోయే మూడు నెలల్లో తీవ్రమైన వర్షాలు వచ్చే నేపథ్యంలో ప్రజలు తిండి గింజలకు తిప్పలు లేకుండా ఉండాలని భావిస్తూ ప్రభుత్వం ముందుచూపుతో ఈ నిర్ణయం తీసుకున్నదని ఆయన అన్నారు. తెలంగాణలోని 33 జిల్లాలతో పాటు హైదరాబాద్ గ్రేటర్ మున్సిపాలిటీలో కూడా ఈ రేషన్ బియ్యం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆ తర్వాత సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రెండు విడతలుగా నిరంతరం పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటించాలని ఎక్కడ కూడా అవినీతి అక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పారదర్శకంగా ఈ రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయవలసిన ఆవశ్యకత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మున్నూరు రవీందర్ డిమాండ్ చేశారు. అంతేకాక వేద ప్రజల సంక్షేమం కోసం రైతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక పార్టీగా భారతీయ జనతా పార్టీ చరిత్రలో నిలిచిపోయిన అని అన్నారు. ముందు చూపు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలం వచ్చినా కూడా ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా పథకం కింద నిధులు విడుదల చేయలేదని గతంలో ఇవ్వవలసిన నిధులు కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. లక్ష రూపాయల రుణమాఫీ సంపూర్ణంగా చేయలేదని రైతులు పెట్టుబడుల కోసం వర్షాలు వస్తున్న నేపథ్యంలో వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని ఆయన అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు రైతాంగ సమస్యలను పరిష్కరించలేకపోతుందని అన్నారు. వెంటనే రైతులకు రైతు భరోసా నిధులతో పాటు బ్యాంకులలో పంటలు ఉన్నారని వడ్డీ లేకుండా ఎకరాకు లక్ష రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడ కూడా ప్రజలు రైతులు ఇబ్బందులకు గురికాకుండా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డ్రైనేజీలు రోడ్లు. విద్యుత్ సరఫరా లో అంతరాయం జరగకుండా చర్య తీసుకోవాలని ఆయన సూచించారు. కడుపునిండా అన్నం పెట్టే ప్రభుత్వంగా భారతీయ జనతా పార్టీ ఈ దేశంలో 140 కోట్ల మంది ప్రజల గుండెలలో గూడు కట్టుకుందని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీని చూసి ఈ రాష్ట్ర ప్రభుత్వం నేర్చుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

# గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై ముందుగానే ప్రచారం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,**





**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై ముందుగానే ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం వనపర్తి మండలం అంకూర్, బలిజపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. రెవెన్యూ సదస్సులో పెట్టిన భూ రికార్డులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ ప్రజలకు దరఖాస్తు ఫారాలు ఒక రోజు ముందుగానే పంచార లేదా, గ్రామంలో రెవెన్యు సదస్సును సద్వినియోగం చేసుకోవాలని టామ్ టామ్ చేశారా అని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్న రెవిన్యూ సదస్సుల పై ప్రజలకు ముందుగానే ప్రచారం చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అక్కడే పరిష్కరించదగిన వాటిని రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని తహసిల్దార్ ను ఆదేశించారు. నోటీస్ ఇవ్వాల్సిన వాటికి వెంటనే నోటీస్ లు జారీ చేసి గడువు లోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**- చౌక ధర దుకాణాల్లో రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలి,**

జిల్లాలోని అన్ని చౌకధర దుకాణాల్లో బియ్యం రికార్డులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం వనపర్తి మండలంలోని అంకూర్, పెద్దమందడి మండలంలోని జంగమయ్యపల్లి గ్రామపంచాయతీల్లోని చౌక ధర దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చౌక ధర దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్ నిర్వహించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి చోట జరగకుండా ఆన్లైన్ రికార్డుతో పాటు స్టాక్ రిజిస్టర్, ఇతర రికార్డులు తప్పనిసరిగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. బియ్యం ఇచ్చిన రసీదులను లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు. సన్న బియ్యం లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సన్న బియ్యం బాగుందా? ఇదే బియ్యం తింటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. చౌక ధర దుకాణాల్లో ఇస్తున్న సన్న బియ్యం బాగుందని దీనినే తింటున్నామని లబ్ధిదారులు కలెక్టర్ కు వివరించారు. ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి, పంచాయత్ సెక్రటరీ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# జర్నలిస్టులకు ఉచిత ఓపి తో సేవలు అందించాలి

- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిని కోరిన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు,
- వైద్య పరీక్షలతో పాటు మెడిసిన్ లో రాయితికై విజ్ఞప్తి చెయ్యాలి,
- సానుకూలంగా స్పందించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పీజే. బాబు,



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు, జర్నలిస్టు కుటుంబాలకు ఉచిత ఓపి తో సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం వనపర్తి ప్రెస్ కమిటీ సభ్యులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పీజే బాబు ను కొత్తకోటలోని తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలను అందించి సహకరించాలని కోరారు. సమాజ హితం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరఫున సహకారం అందించి సహకరించాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో జర్నలిస్టులకు, జర్నలిస్టు కుటుంబాలకు ఉచిత ఓపి సేవలు అందించడంతోపాటు వైద్య పరీక్షలలో 50 శాతం, మందుల కొనుగోలుపై 25.శాతం రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పీజే బాబు త్వరలోనే జిల్లాలోని వైద్యులతో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని ఉచిత ఓపి సేవలతో పాటు రాయితీల వంటి జర్నలిస్టుల సమస్యలపై చర్చిస్తామన్నారు. అంతేకాకుండా జర్నలిస్టులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరఫున హెల్త్ కార్డులు ఇచ్చే విధంగా ప్రత్యేక కార్యక్రమం రూపొందిస్తామని తెలిపారు. త్వరలోనే జిల్లా జర్నలిస్టులతో ఒక ప్రత్యేక సమావేశం కూడా ఏర్పాటు చేసుకుందామన్నారు. జిల్లా జర్నలిస్టుల తరఫున ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్య బృందానికి వనపర్తి ప్రెస్ క్లబ్ (కమిటీ) తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ప్రెస్ కమిటీ సభ్యులు బోలేమోని రమేష్, కొండన్న యాదవ్, లక్ష్మణ్, ఖలీల్, యాదిరెడ్డి, గంధం దినేష్, కుమార్, తిరుపతి, శ్రీనాథ్, మల్లికార్జున్, పురుషోత్తం, తరుణ్, గోపాలకృష్ణ, రవికుమార్, రాజు, రాజ్ కుమార్, రాజేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి అయ్యప్ప ఆలయంలో అభిషేక పూజలు

**పొలిటికల్ పవర్ న్యూస్ అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 04:** తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో బుధవారం స్వామి వారి జన్మ నక్షత్రం అయిన ఉత్తర నక్షత్రం పర్వదినం సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి విశేష అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అభిషేక కార్యక్రమంలో స్వామి వారికి భక్తులు స్వయంగా వచ్చి పాల్గొన్నారు. అనంతరం భక్తులుకు తీర్థప్రసాదాలు అందజేసారు. ప్రతి బుధవారం స్వామి వారికి విశేషపూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అందరూ స్వామి వారిని దర్శించుకుని తరిలించవలసిందిగా కమిటిఐవారు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం అయ్యప్ప స్వామి నూతన ఆలయం నిర్మాణంలో ఉందని భక్తులు తమ సహాయసహకారాలు కమిటి వారికి అందజేయాలని తెలియజేసారు.



# ఎంపీ.మల్లురవి పై వచ్చిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం

- డీఎస్.మహేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** వనపర్తి జిల్లా:నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్.మల్లురవి పై సోషల్ మీడియాలో చేసిన ఆరోపణలను వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిఎస్.మహేష్ తీవ్రంగా ఖండించారు. బుధవారం రోజు పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్ర రాజకీయాల్లో డాక్టర్.మల్లురవి మచ్చలేని నాయకుడని, ఆయనపై ఆరోపణలు సరికాదని, ఆయన వ్యక్తిత్వం గురించి పూర్తిగా తెలుసుకున్న తర్వాతనే ఆరోపణలు చేయాలని ధూయబట్టారు. ఒకరిపై ఆరోపణలు చేసేటప్పుడు, తాగిన ఆధారాలు కలిగి ఉండాలని, ఆకాశం పై దుమ్ము వేస్తే అది వేసిన వాడి నెత్తి మీదనే పడుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని దీనికి నిదర్శనం రాజీవ్ యువశక్తి పథకం అని అన్నారు. క్షేత్రస్థాయిలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆధ్వర్యంలో, ఇంకా అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందని, ప్రతి గ్రామంలో ప్రతి మండల పరిధిలో, జిల్లా స్థాయిలో, ఇలాగే అభివృద్ధి పనులు జరగాలంటే వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్ లో, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక సంఖ్యలో ఓటు వేసి గెలిపించాలని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేందర్, డి బజార్, ఎన్.నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత అలవాట్లు పక్కకెట్టి పనిచేయండి

- అందరికీ అండగా ఉంటా
- ఆపదలో ఆప్తుడిగా వస్తా
- 100 రోజుల అవగాహన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** వనపర్తి మున్సిపాలిటీలో పనిచేసే అధికారులు సిబ్బంది అందరూ వారి వారి పాతా అలవాట్లను పక్కకు పెట్టి పట్టణాభివృద్ధి కోసం పని చేయాలని మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అండగా ఉంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి మునిసిపాలిటీలో నిర్వహించిన 100 రోజుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వార్డు అధికారులుగా, మెప్మా ఆర్పీలుగా, జవాన్లుగా, మీరు నిరంతరం వనపర్తి పట్టణ ప్రజలకు అందించే సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వారిని అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి వనపర్తి జిల్లా కేంద్రం పై ఉందని త్వరితగతిన అభివృద్ధి చెందే వనపర్తి పట్టణాభివృద్ధిలో మీరందరూ భాగస్వాములు కావాలన్నారు. గతంలో మీరు ఎలా పనిచేశారన్నది పక్కకు పెడితే నేటి నుంచి నిబద్ధతతో పనిచేయాలని, విధి నిర్వహణలో మీ దృష్టికి వచ్చే పొరపాట్లను నివృత్తి చేస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఓటర్ లిస్ట్ పై ప్రత్యేక దృష్టి సారించి నిజమైన పట్టణ ఓటర్లను గుర్తించి, డబల్ ఎంట్రీలు ఉన్న వాటిని తొలగించాలని ఆయన సూచించారు. పని విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఖండిస్తున్నాం దగ్గర రెండో కా పెట్టాలి గుర్తుపెట్టుకోండి

- ఘనంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పుట్టిన రోజు వేడుకలు



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** జిల్లా ఎస్పీ. రావుల గిరిధర్ ఐపీఎస్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు జిల్లా ఉన్నతాధికారులు, వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు అభిమానులు హాజరై ఎస్పీ. రావుల గిరిధర్ ఐపీఎస్ తో కలసి కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు. మరికొందరు ఆయనను శాలువా పూలమాల జ్ఞాపికలతో సన్మానించి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా విచ్చేసిన వక్తలు వారు మాట్లాడుతూ... రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లాకు ఎస్పీ గా వచ్చినప్పటి నుండి శాంతి భద్రతల పరిరక్షణలో తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు. అసాంఘిక కార్య కలాపాల నేపథ్యం గల వారిని, రౌడీ షీటర్లను మత్తు పదార్థాలకు బానిసలైన వారిని పిలిచి వారికి చక్కటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అంతేగాక విద్యార్థులు వివిధ స్వచ్ఛంద సేవా సంఘాలతో మహిళా సంస్థలతో సమావేశాలు నిర్వహించి సంస్కారవంతమైన జీవనాన్ని ఎలా గడపాలో వారికి వివరించారనీ గుర్తు చేసుకున్నారు. అలాగే పండుగలు ఉత్సవాల సందర్భంగా ఆయా మతాలవారిని ఆహ్వానించి శాంతియుత వాతావరణానికి తీసుకున్న జాగ్రత్తలను గూర్చి వివరించారు. చక్కటి వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సిసిఎస్ సీఐ, రవిపాల్, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారి, స్వర్ణకార, యాదవ సంఘాల వారితోపాటు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ విద్యార్థిని చదువుతోపాటు క్రీడల్లో రాణించడం గొప్ప విషయం

: జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,05:** అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన సౌత్ ఆసియన్ ఛాంపియన్షిప్ – అట్య పాట్య క్రీడలో ఇండియా తరఫున ఆడి గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినిని అభినందించిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన సౌత్ ఏషియన్ ఛాంపియన్షిప్ లో అట్య – పాట్య క్రీడలో లో భారతదేశ తరఫున ఆడి భారతదేశానికి గోల్డ్ మెడల్ సాధించిన ఆసిఫాబాద్ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ (2 వ సం.) విద్యార్థిని గెడం సుహాసిని ని శాలువా తో సన్మానించి అభినందించిన కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐ.పి.ఎస్.పశ్చిమ బెంగాల్ లోని అసిమర లో మే 30 నుండి జూన్ 1 వరకు ఈ క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్స్ సాధించిన గేడం సుహాసినిని ఈరోజు ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గేడం సుహాసిని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కే కాక రాష్టానికి దేశానికి మంచి పేరు తీసుకువచ్చిందని అభివర్ణించారు. ఆదివాసీ విద్యార్థులు చదువులతోపాటు క్రీడలో రాణించడం గొప్ప విషయం అని అభివర్ణించారు. దేశం తరఫున ఆడి ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# రుద్రూర్ మండల బిజెపి పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

**నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం పొలిటికల్ పవర్ మరియు ఎన్ వి ఆర్ టి వి ప్రతినిధి:** అడప మనోహర్ జూన్: 4. భారతీయ జనతా పార్టీ రుద్రూర్ మండల కమిటీని జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు ఆదేశానుసారం మండల అధ్యక్షులుగా ఆలపాటి హరికృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎం.వి.కృష్ణంరాజు, బేగరి వినోద్ కుమార్, రేపల్లి సాయి ప్రసాద్, బోజుగొండ అనిల్ నియమితులయ్యారు. మండల ప్రధాన కార్యదర్శులుగా ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్ మండల కార్యదర్శులుగా ఎర్రోళ్ల శంకర్, కొండలువాడి సాయిలు, జీలకర్ర విజయ్, అంకె రాజేష్, కోశాధికారిగా కటిక రామరాజును మరియు మండలంలోని అన్ని గ్రామాల నుండి 35 మందిని మండల కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది. నూతనంగా మండల కమిటీలో నియమితులైన వారందరికీ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులందరూ కలిసి రుద్రూర్ మండలంలో పార్టీని బూత్ స్థాయి నుండి పటిష్టం చేస్తూ రుద్రూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను అని మండల అధ్యక్షులు తెలియజేయడం జరిగింది.



# పుట్టు వెంట్రుకల వేడుకలలో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి



**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,05:** జైనూర్ మండలం నందునాయక్ తండా ఆశపల్లి గ్రామం లో జాదవ్ వనిత –ప్రేమ్ సింగ్ గార్ల కుమారుడు చిన్నారి భవ్యన్ష్ నాయక్ పుట్టు వెంట్రుకల వేడుకలకు ముఖ్య అతిథిగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొని చిన్నారిని నిండు మనసుతో అష్టైశ్వర్యాలు కలిగి భవిష్యత్తు లో మంచి విజయాలు, విద్యలో గొప్ప అవకాశాలు సాధించాలని ఆశీర్వదించి, దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ చిరు కానుకగా బహుమతి ప్రధానము చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్

- సీఎం సహాయనిధితో పేద ప్రజలకు ఉపశమనం : ఎమ్మెల్సీ దండే విఠల్

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,05:** బెజ్జూర్ మండలానికి కమెరా నిమ్మబై సులుగుపల్లి అంకుభాయ్ బెజ్జూర్ కొరేత శ్రీశైలం లకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన సుమారు 58000 రూపాయల చెక్కులను ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆస్పత్రులు పాలైన నిరుపేదల కోసం సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు నిరుపేదలు ప్రతి ఒక్కరు సీఎం సహాయనిధి పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్ బెజ్జూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వేశ్వర్ రావు బెజ్జూర్ మాజీ సర్పంచ్ కొండ్ర జగ్గ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీతో ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు...

**- ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేదవారి సొంతింటి కల నెరవేరిన వేళ...**

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 04:** కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్లో పట్టణానికి చెందిన 33 వార్డుల ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ తో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పట్టణానికి చెందిన 33 వార్డుల్లో అర్హులైన 502 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ప్రజా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయకుండా కేవలం తమ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే పంపిణీ చేసిందన్నారు కోరుట్ల పట్టణంలో కేవలం 80 ఇల్లు మాత్రమే మంజూరు చేయగా అది కూడా తమ నాయకులకు కార్యకర్తలకు కట్టబెట్టారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కేవలం ఎన్నికల్లో ఓట్లు దండు పోవడం కోసం తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని బాండ్ పేపర్ రాసి ఇచ్చింది కానీ గెలిచిన తర్వాత బ్రిడ్జి నిర్మాణం ఊసే లేకుండా పోయిందన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 నెలల వ్యవధిలోనే 6 కోట్ల 80 లక్షల రూపాయల మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణ పనులకు పునాది వేసిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో వార్డు ఆఫీసర్ల కృషి అభినందనీయమన్నారు ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాజీ మంత్రివర్యులు స్వర్గీయ రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో సుమారు 5000 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం 80 మాత్రమే మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా పట్టణంలోని 33 వార్డుల ద్వారా 502 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన పోసిటింగ్ పత్రాలు అందజేస్తున్నామన్నారు ఇంకా ఎవరైనా



లబ్ధిదారులు రాని వారు ఉంటే వారికి కూడా త్వరలోనే అందేలా కృషి చేస్తామన్నారు కోరుట్ల నియోజకవర్గం లో ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వార్డు ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క నూతన రేషన్ కార్డును కూడా పంపిణీ చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తుందన్నారు

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి

**- ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం చేయాలి**

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,04:** అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,చింతూరు ఐటీడీఏ ఎదుట 21,రోజు రిలే నిరాహార దీక్షలు కార్యక్రమానికి ఆదివాసి జేఏసీ నాయకులు తిమ్మా.సాయి వెంకట రమణ కారంగూడెం గ్రామ పెద్దలు,యువత కు రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్న వారికి పూలమాల వేసి ప్రారంభించారు.ఈ రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ...2025 జనరల్ డీఎస్సీ నుండి షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీ టీచర్స్ పోస్టులు మినహాయించి యుద్ధ ప్రాతిపదికన 100% స్థానిక ఆదివాసీ పట్టభద్రులతోనే భర్తీ చేసేందుకు ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్స్ విడుదల చేయాలని,తక్షణమే (టిఏసి)ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని,జీవో నెంబర్ 3కు చట్ట బద్ధత కల్పిస్తామని ఎన్నికల ముందు అరకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని,వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్టి



బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్స్ విడుదల చేయాలని,ఐటిడిఏల ద్వారా ట్రైకార్ రుణాలు నిరుద్యోగ యువతకు తక్షణమే మంజూరు చేసి ఉపాధి కల్పించాలని మొదలైన సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలకు ప్రతి గ్రామాన ఉన్న యువత తరలి రావాలి అని పిలుపు ఇచ్చారుఅనంతరం ఆదివాసీ జేఏసీ రాష్ట్రా కార్యదర్శి కుంజా అనిల్ మాట్లాడుతూ...ఆదివాసీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం భారత రాజ్యాంగంలోని ఐదవ ఆరవ షెడ్యూల్డ్ లోని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం పేరా -4 ప్రకారం (టిఏసి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ కమిటీ ఏర్పాటు చేసి తక్షణమే తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించి ఆదివాసీ నిరుద్యోగ పట్టవద్రుల భవిష్యత్తును కాపాడాలని టీఎస్ కమిటీ ప్రజా ప్రతినిధులకు, మరియు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో డివిజన్ జేఏసీ చైర్మన్ జల్లి.నరేష్ ఈ రిలే నిరాహార దీక్షలు కే.స్వరూప,ఇందు,సరిత,దేవి వీరలక్ష్మి,కారం సుబ్బారావు,మడకం అశోక్ కారం చంటి మంగాదేవి,లక్ష్మి కే.భావన కే.పద్మ,కే సంతకుమారి,కే పొద్దయ్య టీ.సిద్దు మొదలైన వారు పాల్గొన్నారు.

# బస్టాండ్ వద్ద డెకాయ్ ఆపరేషన్ నిర్వహించిన ఆసిఫాబాద్,కాగజ్ నగర్ షీ టీమ్స్

**- మహిళలు, విద్యార్థినిలు వేధింపులకు గురి అయితే షీ టీం నెంబర్స్ 8712670564 / 8712670565 ను సంప్రదించండి: కాగజ్ నగర్ షి టీమ్ ఇంచార్జ్ ఎ.ఎస్.ఐ సునీత**

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,05:** ఆసిఫాబాద్ లోని టి.ఆర్ నగర్, కాగజ్ నగర్ బస్ స్టాండ్ వద్ద వేర్వేరు గా ఆసిఫాబాద్, కాగజ్ నగర్ షీటీమ్స్ పోలీసులు బుధవారం ఈరోజు డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు గారి ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ (ఇంచార్జి) చిత్తరంజన్ గారి పర్యవేక్షణలో మహిళల భద్రత కోసం డెకాయ్ ఆపరేషన్ నిర్వహించామని షీటీమ్ ఇంచార్జ్ ఎ.ఎస్.ఐ సునీత తెలిపారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో మఫ్టీలో తిరుగుతూ పర్యవేక్షించారు.బస్టాండ్ వద్ద పాఠశాల విద్యార్థినులను, మహిళలను ఇబ్బంది కలిగించిన ఆకతాయిలను గుర్తించి,వారిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎవరైనా మహిళలు, విద్యార్థినిలు ఆకతాయిల వేధింపులకు గురైతే డయల్ 100కు గానీ షీటీమ్స్ నంబర్ 8712670564(ఆసిఫాబాద్), 8712670565(కాగజ్ నగర్) కు గానీ ఫోన్ చేసి లేదా వాట్సాప్ మెస్సేజ్ ద్వారా సమాచారం ఇవ్వాలని వివరించారు. ఈ ఆపరేషన్ లో ఎఎస్సై సునీత తో పాటు షి టీమ్ సిబ్బంది బి.రమాదేవి, బి. శ్రీనివాస్,స్వప్న,రజిని, ఇ.స్వప్న,దినేష్ లు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుతంగా మత సామరస్యంతో జరుపు కోవాలి

**- బిచ్కుంద సీ ఐ జగడం నరేష్, ఎస్ ఐ కొండా విజయ్**





**పొలిటికల్ పవర్ కామారెడ్డి జిల్లా స్టాఫ్ బ్యూరో బషీర్ :** బక్రీద్ పండుగను శాంతియుతంగా,మత సామరస్యంతో జరుపుకోవాలని బిచ్కుంద సీ ఐ జగడం నరేష్ ఎస్ ఐ కొండా విజయ్ పిలుపునిచ్చారు. బుధవారం పోలీస్ స్టేషన్ లో ఈనెల 7న బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ వారి ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు, హిందు మత పెద్దల తో కలిసి శాంతి కమిటీ సమావేశం జరిగింది.బక్రీద్ పండుగ ఏర్పాట్ల గురించి, ప్రార్థనా స్థలాల పరిశుభ్రత, గోవుల అక్రమ రవాణాను నివారించడం మరియు , బందోబస్తు నిర్వహణ ఇతర సంబంధిత అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సీ ఐ నరేష్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గోవుల అక్రమ రవాణా జరగకుండా చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని సూచించారు. గోవులను రక్షించడంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి ఆహారం అందించడానికి పంచాయతీ శాఖ తరపున చర్యలు తీసుకోవాలన్నారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లకు గ్రామపంచాయతీ అధికారులు సహకారం అందించాలని తెలిపారు. ప్రార్థనా స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా సీ ఐ నరేష్ హెచ్చరించారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు సమాచారం అందిస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఎస్ ఐ కొండా విజయ్ మాట్లాడుతూ మండలం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ మత పెద్దలు మందిర్ చైర్మన్ రామ్ పటేల్ మార్కెట్ కామెటీ వాయిస్ చైర్మన్ పరమేష్ పటేల్ చాహుల హన్మాండ్లు వాట్నాలర్ రమేష్ సాయి బాబా మరియు ముస్లీమ్ మత పెద్దలు జావీద్ పటేల్ అఫ్జాల్ హఫీజ్ మజాహ్రా అఫ్రోజ్ పోలీస్ సిబ్బంది ట్రేనింగ్ ఎస్ ఐ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారె సారథ్యంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**- దశాబ్ద కాలంనాటి కలను నిజం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం**

**- కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్**



**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్,04:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్ ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న పేద మధ్యతరగతి ప్రజల కల ను నేడు ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన అన్నారు.అదేవిధంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నాయకత్వంలో జగన్నాధపురం పంచాయతీలో ఎల్ వన్ లో 292 పేర్లు నమోదు చేయగా 51 ఇల్లు మంజూరు అయ్యాయని మిగిలిన కుటుంబాలకు దశల వారీగా ఇళ్ళు మంజూరు అవుతాయని తెలిపారు ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా ఇల్లు నిర్మించాలని అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎవరు గందరగోళం పడవద్దు అని అపోహలు పెట్టుకోవద్దని దశలవారీగా బిల్లులు చెల్లింపు ఉంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలుమార్లు గుర్తు చేశారని ఆయన అన్నారు పంచాయతీ సెక్రెటరీ ఇబ్రహీం లబ్ధిదారుల వివరాలు సేకరించి ఇందిరమ్మ ఇళ్ల యాప్ లో అప్లోడ్ చేశారు కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చర్ల మండలంలో ప్రకృతిని కబలిస్తున్న నకిలీ ఇసుక మాఫియా

**- ఇసుకను దోపిడీ చేస్తున్న ఇసుక రైసింగ్ ఆంధ్ర కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి**

**- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన న్యూ డెమోక్రసీ నేత ముసలి సతీష్**

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్,04:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో గోదావరి నది మధ్యలో ఇసుక తవ్వకాలు రైతులకు తీరని నష్టం చేకూరుతుందని తక్షణమే వీటి పైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ డిమాండ్ చేశారు ప్రకృతి వనరులను దోచుకుంటూ రైతులకు జీవనాధారమైన నీటి బోర్లను ఎండి పోయేలా చేసి త్రాగునీరు సమస్యను పెంచుతున్నారని నకిలీ ఇసుక మాఫియా రేసింగ్ కాంట్రాక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అసలు జిల్లా అధికారులు అక్రమాలకు ఎందుకు అండగా నిలబడుతున్నారు ఇసుక తవ్వకాలు మానవ శక్తితో జరగాలని తద్వారా శ్రామికులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాం నేషనల్ గ్రీన్ ట్యూబీనల్ మార్గదర్శకాల ప్రకారం జెసిబి మిషనరీలు పెట్టి తవ్వకాలు జరపడం అనేది అది చట్ట విరుద్ధం అని ఇది ప్రకృతికీ విరుద్ధం అని అయినా గోదావరి నది మధ్యలో పెద్ద పెద్ద జెసిపి లు పెట్టి తవ్వకాలు జరుపుతున్నారని నిరుపేదలకు దక్కే ఉపాధిని దోచుకుంటూ కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు పగలు మాత్రమే తవ్వకాలు జరిపి ప్రజలకు ఉపాధి కల్పించాలి కానీ రాత్రి పగలు 24 గంటలు తవ్వకాలు జరిపి వేల లారీలలో అధిక లోడ్ చేసి పక్క రాష్ట్రాలకు పొలాల మధ్యలో నుండి తొలకాలు జరపడం వలన రైతుల బతుకులు అయోమయంగా మారాయని రైతుల పొలాలు మొత్తం నాశనం అవుతున్నాయని ఇసుక దోపిడి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రధాన రహదారుల పైన అధిక ఇసుకలోడుతో అతి వేగంతో లారీలను నడుపుతున్నారని దీని కారణంగా వందల మంది అబాగ్యుల పర్యాటకుల ప్రాణాలు పోయాయని వారికి నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని ఇది ప్రభుత్వం లోపమేనని ఆయన



విమర్శించారు ఇసుక హైదరాబాదుకు రవాణా చేసి కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారని దీనిపైన ఇన్కమ్ టాక్స్ అధికారులు కూడా జోక్యం చేసుకోని చర్యలు తీసుకోవాలనీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తా ఉన్నాం లేనియెడల గిరిజన ఆదివాసి ఉద్యమాలతో మీ అంతు చూస్తాను హెచ్చరిస్తున్నాం అన్నారు.